## ధాం "బింకం"

లాయర్ డాంబికరావు సార్థక నా మధేయుడు ప్రాక్టీస్ తక్కువ. ఫోజు ఎక్కువ. దీనివల్ల ఎప్పుడో పుట్టి మునుగుతుందని పెళ్ళాం విమర్శిస్తున్నా పట్టించుకోడు. డాంబికరావు ఆ పూట మహా బిజీగా వున్నాడు. హ వున్నట్లు కనిపిస్తున్నాడు ఆఫీస్ రూంలో. ఉదయం పది గంటలు కావస్తోంది. స్ప్రింగ్ డోర్ తెరుచుకుని ఒక యువకుడు వచ్చాడు గబగబా.

పుస్తకం సీరియస్‌గా చదువుతున్న లాయర్‌గారు ఆ కుర్రాణ్ణి కూచోమని సైగ చేసి పక్కనున్న ఫోనందుకున్నాడు. ఉపన్యాసం మొదలెట్టాడు. ఆ గంగా ప్రవాహం ఎంతకూ ఆగదే.

కుర్రవాడు వింతగా ఆయన వంకనే చూస్తున్నాడు.

ఫోనులో మొదటి ఘట్టం పూర్తిచేశాడు. మరో నెంబరుకు డయల్ చేశాడు. అవతలి వ్యక్తితో మరో ఉపన్యాసం ప్రారంభించాడు. నిమిషాలు గడుస్తున్నాయి భారంగా. ఆ కుర్రవానిలో సహనం సన్నగిలుతున్నా, ఏమనుకున్నాడో యేమో అలాగే నిలబడ్డాడు.

దాదాపు పది నిమిషాలు గడిచాయి.

డాంబికరావుగారు ఫోన్ పెట్టేశాడు. సగర్వంగా ఆ కుర్రవాని వంక తిరిగాడు.

"యస్. వాట్ కెన్ ఐ డూ ఫర్యూ" అన్నాడు పోజుగా, గీరగా. తనెంత బిజీనో అతగాడి కర్థం అయి వుంటుందని.

"నేను టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ నుంచి వస్తున్నానండీ " ఫోన్ చెడిపోయిందని కబురెట్టారటగా. ఇక అవసరం లేదనుకుంటాను. బాగయినట్టుందిగా" కొంటెగా అంటూ విసవిసా వెనక్కి నడిచాడు.

గుడ్లు తేలేశాడు లాయరుగారు కాలికింద పెట్టిన కాలింగ్ బెల్‌ను చూస్తూ ఒక్క తన్ను తన్నాడు కసిగా. "తిక్క కుదిరింది" కచ్చగా అన్నది లోపలినుంచి బైటకు వచ్చిన లాయర్‌గారి అర్థాంగి.

-సుచంద్ర

## లెక్క

"మీరు నాకు రూ. 20 అప్పు ఇస్తానని చెప్పి, రూ. 10 మాత్రమే ఇచ్చారనుకోండి. అప్పు దేమవుతుంది?" అని ఒక ఇల్లాలు భర్తను ప్రశ్నించి తనకు తనే సమాధానం చెప్పింది.

"మీకు నేను రూ. 10 బాకీ వుంటాను. నాకు మీరు 10 రూ.లు బాకీ వుంటారు. అప్పుడు ఎవరికి ఎవరూ బాకీ తీర్చాల్సిన అవసరం వుండదు అంతేగా!"

—బద్దిగం పాండురంగారెడ్డి,
(కరీంనగర్)

## పాట్లు తిప్పలు



-ఎస్. వేణుగోపాల్ కుమార్.
-సోమయాజుల సాయిప్రసాద్

ఆ దృశ్యం చూసిన కంపార్ట్‌మెంట్‌లో అందరూ చలించిపోయారు.

నోట్లో కండువా కుక్కుకుని నిశ్శబ్దంగా రోదిస్తున్న ముసలతని భుజం మీద చెయ్యి వేసి ఓదార్పుగా అన్నాడు మూర్తి "ఊరుకోండి, పెద్దవారు మీరే ఇలా బెంబేలుపడిపోతే, ఆమె ఏమయిపోతుందో ఊహించారా? మీకు బాధగా వుంటుంది, నేను కాదనను కానీ, మీరే బెంగ పడిపోతే మరి ఆమెని ఓదార్చేదెవరు? లేవండి లేచి ఆ కన్నీళ్లు తుడుచుకోండి."

"ఎలా ఊరుకోగలనండీ! ఒకటా? రెండా? అయిదువేలు పోయాయి! నా బాధ డబ్బు పోయిందని కాదు. నాకున్నదంతా ఊడ్చి ఒక్కగానొక్క పిల్ల పెళ్ళి చేశాను. దాన్ని ఒక అయ్య చేతిలో పెట్టానని తృప్తి పడ్డాను. కానీ ఆ ఆనందం, తృప్తి ఎంతోసేపు నిలవ లేదు. నెల తర్వాత మా అల్లుడి అసలు రంగు బయటపడింది. అతడికి లేని వ్యసనమంటూ లేదు. పెళ్ళైన నెల నుంచీ వ్యసనాలకు కావలసిన డబ్బుల కోసం దీన్ని పుట్టింటికి పంపడం మొదలుపెట్టాడు. ఇది ఎదురు తిరిగితే గొడ్డును బాదినట్టు బాదేవాడు. అత్తింట్లో అది పడుతున్న బాధలు చూడలేక నా శక్తికి మించినదైనా అప్పుచేసి అతడడిగిన డబ్బు ఇస్తూ వుండేవాణ్ణి. కానీ మొన్నటికి మొన్న ఆఫీసు డబ్బుతో పేకాడాడు ఆ త్రాష్టుడు. ఆఫీసు డబ్బు కాజేశాడని మా అల్లుణ్ణి అరెస్ట్ చేశారు.

దిక్కు తోచక "నాన్నా! ఇప్పుడు నేనేం చెయ్యాలి" అంటూ భోరున ఏడుస్తూ వచ్చింది. మా అల్లుడిని విడిపించే ప్రయత్నాలు చేశాను. ఆఫీసు డబ్బులు అయిదువేలు కడితే జైలు నుంచి విడుదల చేస్తామని చెప్పారు. అందుకని నాలుగయిదు చోట్ల అప్పుచేసి. అయిదువేలు సంపాదించి తీసుకువెడుతున్నాను. కానీ, ఇలా ఆ డబ్బున్న సూట్‌కేసే పోతుందనుకోలేదు" ఆపై ముసలతను మాట్లాడలేకపోయాడు. దుఃఖంతో అతడి గొంతు పూడుకుపోయింది.

"అయినా మీరు ఆ డబ్బున్న సూట్‌కేస్‌ను బెర్త్ మీద పెట్టకుండా వుండాల్సింది. అక్కడ పడుకున్న ఉంగరాల జుట్టతను సూట్‌కేస్ పట్టుకు దిగుతుంటే అతడి సూట్‌కేస్ అనుకున్నాను. అయినా పడుకోబోయే ముందు మీ డబ్బున్న సూట్‌కేస్ మీ దగ్గర పెట్టుకోవలసింది" అన్నాడో సహ ప్రయాణీకుడు.

"మీరు చెప్పింది నిజమే! కానీ ఎదురు బెర్త్ మీదే



## డబుల్ మీనింగ్

జుట్టు పెరిగి పిరాగ్గా వుండడం చేత సెలూన్‌కి వెళ్ళాను.

వాడు టేప్ రికార్డర్ క్రొత్తగా కొన్నట్టున్నాడు. 'డిస్కో డాన్స్' పాటల కేసెట్ పెట్టాడు.

అతను నా తల వెనుక వైపు వున్న జుట్టును కత్తిరిస్తున్నాడు. నాకు ఆ భారీ మ్యూజిక్ తల నొప్పి కలిగించడం వల్లన 'కొంచెం తగ్గించమన్నా'ను. అదే నేను చేసిన పెద్ద తప్పు.

ఇప్పుడు అతను ముందువైపు జుట్టు కత్తిరించి, మీసాలు కత్తిరిస్తున్నాడు. అతను ఇంకా సౌండ్ తగ్గించ లేదేమిటా! అని మళ్ళీ 'తగ్గించ'మన్నాను. ఇక వాడు తగ్గించకపోయేసరికి, పోనీలే అని ఊరుకున్నా.

నా ముఖం అద్దంలో చూసుకుందామని అద్దం ముందుకు వచ్చి నిలుచున్నాను. ఎవరో నా వెనుక నిల్చున్నారు. ఎవరా! అని వెనక్కి తిరిగి చూశాను. ఎవరో కాదు, ఆ శాల్తీ నేనే!

అతన్ని తిట్టి ప్రయోజనం లేదు. నేను తగ్గించమన్నది సౌండు. సెలూన్ వాడు అనుకున్నది జుట్టు.

నేను ఇంటికి వెళ్ళి 'అమ్మా!' అని పిలిచాను. కానీ మా అమ్మ రాలేదు. నా భార్యామణి వచ్చింది. ఒక గ్లాసుడు బియ్యంతో వచ్చింది. పిలిచింది ముష్టివాడను కొని. తరువాత ఏదేదో జరిగింది లెండి.

అప్పటి నుండి నేను సెలూన్‌కి వెళ్ళినప్పుడు ఒకొక్కమాట పరిశీలించి మరీ మాట్లాడతాను.

—ఆర్. హేమంత కుమార్